www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 259 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 8 సోమవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 259 | Rangareddy | Editor : Yela.Purushotham | 8 Monday , December 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## దేవునిపల్లి గ్రామపంచాయతీలో అభ్యర్థి చేగూరి సంధ్య శ్రీనివాస్ గౌడ్ ప్రచారం ఉత్సాహంగా



**షాద్ నగర్, 7 డిసెంబర్, (నగర నిజం) :** దేవునిపల్లి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చేగూరి సంధ్య శ్రీనివాస్ గౌడ్ ఉంగరం గుర్తుతో ఇంటింటి ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. గ్రామంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రాథమిక ప్రణాళికలను ప్రజలకు వివరిస్తూ మద్దతు కోరారు.సంధ్యను బలపరిచిన నాయకులు, అభ్యర్థులు కూడా ఆమెతో పాటు ప్రచారంలో పాల్గొని ప్రజలతో కలిసి నడిచి పార్టీ భావజాలాన్ని వివరించారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి ఆధారంగా తమను ఆశీర్వదించాలని గ్రామస్థులను కోరారు.ప్రచార బృందాన్ని ప్రజలు ఆత్మీయంగా స్వాగతించగా, పలువురు స్థానికులు తమ సమస్యలను నేరుగా అభ్యర్థికి తెలియజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి పనిచేస్తామని సంధ్య హామీ ఇచ్చారు. గ్రామంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమం బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## ఉంగరం గుర్తుకు ఓటేద్దాం బుగ్గ సాలయ్య గెలిపిద్దాం



**షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం):** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బుగ్గ సాలయ్యకు మద్దతుగా ఉంగరం గుర్తు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు . గ్రామ ప్రజలతో పాటు స్థానిక నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ ప్రచారం ఇంటింటికి చేరుతూ వేగంగా సాగుతోంది.గ్రామ ప్రజల అభివృద్ధి కోసం పనిచేయడానికి అవకాశం ఇవ్వాలని, తమ ఓటును ఉంగరం గుర్తుకు వేసి బుగ్గ సాలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో నాయకులు విజ్ఞప్తి చేశారు.సమాజ అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం, శుద్ధమైన తాగునీటి సదుపాయం, రహదారుల మరమ్మత్తు, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని బుగ్గ సాలయ్య హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ప్రచారానికి మంచి స్పందన ఇస్తూ, ఎన్నికల రోజు ఉంగరం గుర్తుకు ఓటేస్తామని తెలిపారు.

# హైదరాబాద్ వైపు మొగ్గు చూపుతున్న ప్రపంచ దేశాలు



- రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 ( నగరనిజం ) :** హైదరాబాద్ వైపు ప్రపంచ దేశాలు మొగ్గు చూపుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాలతో పోటీపడే విదంగా అభివృద్ధి చేస్తున్నమని అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశిలించారు. ఈ సందర్భంగా డిజిటల్ టెన్నెల్, సెషన్ హాల్, లను పరిశీలించిన మంత్రి, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయా లని అధికారులకు మంత్రి సూచన చేశారు. అనం తరం అక్కడే కనువిందు చేస్తున్న ఆర్టీసీలో మొదటి తరం ఆర్టీసీ బస్సు అయినటువంటి అల్బేన్ నుండి ఎలక్ట్రిక్ బస్సు వరకు ఆర్టీసీ అభివృద్ధి అని ప్రదర్శ నగా ఉంచిన ఆర్టీసీ బస్సులను మంత్రి ఆసక్తిగా తిలకించారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందని, ప్రపంచ దేశాలు హైదరా బాద్ వైపు చూస్తున్నాయన్న మంత్రి పొన్నం ప్రభాక‌ర్ తేలిపారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రావణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## "బతికుండి పోరాడితేనే హక్కులు వస్తాయి"

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం



**ఎల్బీనగర్, డిసెంబర్ 7, (నగర నిజం):** బీసీ హక్కుల సాధన కోసం ప్రాణత్యాగాలు కాదు, బతికుండి బరిగీసి పోరాడాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అధ్యక్షుడు బొంగు రఘు గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారం కాదని, కొన్ని రాజకీయ నాయకులు ప్రజల ఆత్మహత్యలను అవకాశంగా మార్చుకుని ఎదగాలని చూస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "తెలంగాణ ఉద్యమంలో బలిదానం చేసిన వారు అందరూ పేద కుటుంబాలవారే. ధనవంతుల కుటుంబాల నుంచి గాని, రాజకీయ వారసత్వ కుటుంబాల నుంచి గాని ఒక్కరు కూడా త్యాగం చేయలేదు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత అమర వీరుల త్యాగాల మీద పెలాలు ఏరుకుంది ధనవంతులైన వారు, నాయకులైన వారు. రాష్ట్ర సంపదను లూటీ చేస్తూ ఎదిగిన వారు, అమరుల కుటుంబాలను మాత్రం పట్టించుకోలేదు" అని రఘు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధనలో 1200 మంది బలిదానం చేసినా, ఈ రోజుకు లబ్ధి పొందుతున్నది కొంత మంది కుటుంబాలే తప్ప అమరుల కుటుంబాలు కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ ఉద్యమం విషయంలో కూడా ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందనడం బాధాకరమని, ఎవ్వరూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని హితవు పలికారు. "ప్రాణాలు తీసుకోవడం కాదు, బతికుండి ప్రభుత్వాల మెడలు వంచించి హక్కులు సాధించుకోవాలి. బీసీలు ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులు దక్కించుకోవాలి" అని బొంగు రఘు గౌడ్ పిలుపునిచ్చారు.

## రాయపోల్ గ్రామపంచాయతీ 3వ వార్డు ఏకగ్రీవం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 3వ వార్డు ఏకగ్రీవం అయ్యింది. 3వ వార్డు సభ్యులుగా అచ్చన శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా ఏకగ్రీవంగా ఎన్నికైన అఛనే శ్రీకాంత్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. 3వ వార్డు అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతానని చెప్పారు. గ్రామంలో, 3వ వార్డులో ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు సాగుతానని అన్నారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన అచ్చన శ్రీకాంత్ ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీష్, మడుపు శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఉదయ్ కిరణ్ ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నగర్ నిజాం ప్రతినిధి):** చందానగర్ డివిజన్ నేత కట్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఉత్సాహభరితంగా, వేడుకల వాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు & ఛైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ తన బృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డిని పూలగుఛరే అందించి, శాలువాతో ఘనంగా సన్మానిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజాసేవా పథంలో మరింత ఆరోగ్యంతో, ఆనందంతో, విజయాలతో ముందుకు సాగాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు.వేడుకలో శరత్, కృష్ణ , వంశీ, వాసు, రత్నచారి, ప్రవీణ్, వినోద్, సతీష్, వినయ్ తదితర మియాపూర్ యువ నాయకులు ఉత్సాహంగా పాల్గొని వేడుకకు విశేషమైన శోభను చేకూర్చారు.జన్మదిన వేడుకలో భాగంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. సేవా భావంతో ముందుకు వచ్చిన బృందాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ ప్రత్యేకంగా అభినందించారు.

## సాయి ఈశ్వర్ చారి కి ఖమ్మంలో ఘన నివాళులు

- తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**ఖమ్మం :(నగర నిజం బ్యూరో :) డిసెంబర్ 7,** తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడంలో విఫలమై నా బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకత్వం విఫలమైందని నా బీసీ ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో అన్యాయం జరిగిందని ఆవేదనతో కలత చెందిన ఈశ్వర చారి ఆత్మహత్య ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు నివాళిగా తెలంగాణ బీసీ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పూలే ప్రాంగణం నుండి మయూరి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి బీసీ జేఏసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ అధ్యక్షత వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ ఉద్యమ నాయకులు డాక్టర్ కేవి కృషా?రావు మేకల సుగుణ రావు పిండిపోలు రామ్మూర్తి బిసి జేఏసీ బత్తిని మధు గౌడ్ నరేందర్ విద్యావంతుల వేదిక విజయ్ తెలంగాణ పీపుల్స్ జేఏసీ కాకి భాస్కర్ స్పర్శ అధ్యయన వేదిక బెజ్జంకి ప్రభాకర చారి టీఎన్జీవో నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు ఎలమందల జగదీష్ విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు వసంత బాబు తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు బచ్చల పద్మాచారి బద్రు నాయక్ నంగారా బేరి రాష్ట్ర నాయకులు దాసరి శ్రీనివాస్ మాల మహానాడు పాపారావు చారి కొరివి ధనలక్ష్మి బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు పోతురాజు రమాదేవి నాగేశ్వరరావు యాదవ్ పుల్లయ్య చారి రమేష్ యాదవ్ అనిల్ యాదవ్, చిన్నోజి పుల్లయ్య చారి మోతుకూరి వెంకటాచారి నరేష్ చారి దరిపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.పూలే విగ్రహం దగ్గర అమరుడు సాయి విశ్వనాచారి మృతికి సంతాపాన్ని ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈశ్వర చారి సూర్తి తోటి మరో ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. 42% బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో యువ నిరాకరించిన కాంగ్రెస్ బిజెపి పార్టీల అవకాశవాద వైఖరికి నిరసనగా ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పటికైనా కాంగ్రెస్ బిజెపి పార్టీలు స్పందించి న్యాయబద్ధంగా ఆలోచన చేసి ఇప్పుడు జరుగుతున్నటువంటి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టే బిల్లును ప్రవేశపెట్టాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు.

# మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం సంఘం అధ్యక్ష పీఠం గౌడీ అమర్నాథ్ కైవసం




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నగర్ నిజాం ప్రతినిధి):** మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం మహేశ్వర సంఘం (2025-27) నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం బాలానగర్‌లోని రాజు కాలనీ జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. సార్వత్రిక ఎన్నికలను తలపించేలా పెద్ద సంఖ్యలో సభ్యులు తరలిరావడంతో పోలింగ్ కేంద్రం సందడిగా మారింది. ఈ ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర మాలజంగం మహేశ్వర సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బాల సిద్దయ్య, అడ్వైజర్ పురం శివశంకర్, ప్రధాన కార్యదర్శి తాలూకా రాజశేఖర్ పర్యవేక్షించారు. రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరించారు .హెూరాహెూరీ పోరు-56 ఓట్ల తేడాతో విజయం సంఘంలో మొత్తం 480 కుటుంబ ఓట్లు ఉండగా, 321 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం రెండు ప్యానెల్ల మధ్య హెూరాహెూరీ పోరు జరిగింది.

బాలానగర్ నివాసి గౌడీ అమర్నాథ్ నేతృత్వంలోని ప్యానెల్ విజ యం సాధించింది. అమర్నాథ్ తన సమీప ప్రత్యర్థి బొబ్బిలి రమేష్‌పై 56 ఓట్ల మెజారి టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మాదరి రవి శేఖర్ 164 ఓట్లతో విజయం సాధించారు. అనంతరం ఎన్నికల అధికారి పర్స శ్యామ్ రావు, గౌడీ అమర్నాథ్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మాలజంగం మహేశ్వర సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు.సభ్యుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం: అమర్నాథ్ ఈ సందరరేగా నూతన అధ్యక్షుడు గౌడీ అమర్నాథ్ మాట్లాడుతూ, తనను విశ్వసించి గెలిపించిన ప్రతి సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. సభ్యుల అభ్యున్నతే తమ ప్రాధాన్య లక్ష్యమని, సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## గోపాల్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి బలపరిచిన అభ్యర్థి (మండ్ల ఆంజనేయులు అడ్వకేట్) సతీమణి ఎల్లపోగుల సువర్ణకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్





**వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 7(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)** వనపర్తి నియోజకవర్గం గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఆదివారం నాడు స్థానికసంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్ మహాశయులను ఆత్మీయంగా పలకరిస్తూ మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి (మండ్ల ఆంజనేయులు అడ్వకేట్) సతీమణి ఎల్లపోగుల సువర్ణ ఉంగరం గుర్తుపైన ఓటు వేసి ఎల్లపోగుల సువర్ణ ని భారీ మెజార్టీతో గెలిపించలని గ్రామప్రజలను కోరిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ వారితో పాటు ప్రచారంలో పాల్గొన్న ఏర్పుల వెంకటయ్య యాదవ్ వనపర్తి మాజీ జెడ్పిటిసి ,పొట్టినేని గోపాలకష్ణ నాయుడు,డాక్టర్ యం.ఏ.లతీఫ్, మాజీ డైరెక్టర్ ,బొడ్డుపల్లి పరుశరాముడు మాజీ కౌన్సిలర్, పట్టణ అధ్యక్షులు శివన్నగారు,వెంకట్ రెడ్డి ,మండ్ల ఆంజనేయులు,కొంకలి వెంకటేష్ ,పర్వతాలు,మందడి నాగరాజు,జోగు సంజీవ ,ఉప్పరి వెంకటమ్మ ,అక్కల చంద్రశేఖర్ శేఖర్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా గెలిపించండి.

- **నాగిరెడ్డి కూడా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి చంద్రలింగం గౌడ్.**



**మొయినాబాద్,07 డిసెంబర్ (నగర నిజం):** నాగిరెడ్డి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఫుట్బాల్ ( బాల్) గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు వెనువంట ఉంటూ కోరుకుంటున్నానని ఎలుగని విజయలక్ష్మి చంద్రలింగం గౌడ్ అన్నారు ఈ సందరరేగా ఆదివారం గ్రామంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు తమను గెలిపించుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేసుకోవాలని కోరారు గతంలో గ్రామంలో అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజలకు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో మండల జిల్లా స్థాయిలో చంద్ర లింగం గౌడ్ జడ్పిటిసిగా ఉన్నప్పుడు ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ప్రజలు ఆదరించి సర్పంచ్గా గెలిపిస్తే నాగిరెడ్డి గూడా గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కోరారు ప్రజలే నాకు అండగా ఉంటారని అందరితో కలిసి పని చేస్తానని గ్రామాభివృద్ధి నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నాగిరెడ్డి గూడా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివ ృద్ధి చేస్తూ కృషి చేసేందుకు అన్ని రంగాలలో అన్ని వర్గాలతో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు.

# పాల్మాకుల్ సర్పంచ్‌గా రవి నాయక్‌ను గెలిపించండి





- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
- **శంషాబాద్ (మం) పాల్మాకుల్ లో కాంగ్రెస్ మద్దతుదారుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే**
- **ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చిన ప్రజలు**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి):** ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో పాల్మాకుల్ సర్పంచ్ గా కాంగ్రెస్ మద్దతుదారుడైన రవి నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి కోసం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులకు పట్టం కట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ లో విస్తృతంగా పర్యటించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ మేరకు కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ తో పాటు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మద్దతుదారుల తరపున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... అధికార పార్టీ మద్దతుదారులను సర్పంచ్లుగా గెలిపించుకుంటే గ్రామాలు అభివ ృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ మద్దతు దారుగా పాల్మాకుల్‌లో సర్పంచ్‌గా పోటీ చేస్తున్న రవి నాయక్‌తో పాటు పంచాయతీ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మద్దతు దారులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి రవి నాయక్ ను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున గ్రామాల్లో కూడా అధికార పార్టీ మద్దతుదారులు ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పుడే గ్రామాలు అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామాల అభివ ృద్ధి కోసం కాంగ్రెస్ మద్దతు దారులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రవి నాయక్ గతంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా ఈ ప్రాంత అభివ ృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని ప్రకాష్ గౌడ్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్, కాంగ్రెస్ నేతలు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, శ్రవణ్ గౌడ్, గుడాల కష్ణ గౌడ్, ప్రవీణ్ గౌడ్, హుమ్లా నాయక్, లాలూ నాయక్, గోపాల్ నాయక్, నీళ్ల శ్రీధర్ గౌడ్ (కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి), మహమ్మద్ జహంగీర్, జమీర్, ఇబ్రహీం తదితర పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉంగరమ్మ గుర్తుకు ఓటు వేద్దాం రాజు నాయక్ ని గెలిపిద్దాం






**షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని చాకలి దాని గుట్ట తాండ, తాటి గడ్డి తండా, హెచ్‌బిఎల్ తండాలో ఉంగరం గుర్తుకు ఓటేద్దామని కాంగ్రెస్ నాయకులు విస్త ృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జటావత్ రాజు నాయక్ బైక్ ర్యాలీలతో ప్రచారం ముమ్మరం చేశారు. ఇంటింటి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి క ృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గ్రామ అభివ ృద్ధి, తాగునీరు, శుభ్రత, రహదారుల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు ప్రకటించడంతో ప్రచారానికి ఊపువెుట్టింది. ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించి గ్రామానికి అభివ ృద్ధి మార్గం సుగమం చేయాలంటూ జటావత్ రాజు నాయక్ గ్రామస్థులను కోరారు.

## సుల్తాన్ పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- **కాంగ్రెస్ నేత యాటకారి సిద్ధేశ్వర్ ముదిరాజ్**
- **కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్ ముదిరాజ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సిద్దేశ్వర్ ముదిరాజ్**




**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి):** ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీపై కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ యాటకారి సిద్ధేశ్వర్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుల్తాన్ పల్లి కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా యాటకారి వెంకటేష్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని సుల్తాన్ పల్లి లో కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాటకారి వెంకటేష్ ముదిరాజ్ గెలుపు కోసం సిద్దేశ్వర ముదిరాజ్ విస్త ృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటిం టికి వెళ్లి వెంకటేష్ ముదిరాజ్ ను గెలిపించాలని ఓటర్లను ప్రాధేయపడ్డారు. ఈ సందర్భంగా మాట్లా డిన మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరా జ్..... గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు సుల్తాన్ పల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన ప్రజలకు వివరించారు. అదే సూార్తీతో ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా యాటకారి వెంకటేష్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహిళల హ్యాండ్ బ్యాగ్ గుర్తుపై ఓటు వేసి వెంకటేష్ ముదిరాజ్ ను సర్పంచ్ గా గెలిపించా లని యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వెంకటేష్ ముదిరాజును సర్పంచ్ గా గెలిపిస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహాయ సహకారాలతో సుల్తాన్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. మరోవైపు ఈసారి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఒక్కసారి తనకు సర్పంచ్ గా అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కాంగ్రెస్ మద్దతు దారుగా పోటీ చేస్తున్న యాటకారి వెంకటేష్ ముదిరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## బీఆర్ఎస్ పార్టీ నిబంధనలను అతిక్రమిస్తే వేటు తప్పదు

- **యాచారం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్**
- **పార్టీ నుండి మాజీ జెడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్య సస్పెండ్**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 ( నగరనిజం ) :** బీఆర్ఎస్ పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే వేటు తప్పదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు... బీఆర్ఎస్ పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన కారణంగా మాజీ జెడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్యను పార్టీ నుండి తొలగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ నిర్ణయించిన సర్పంచ్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తే వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. మాల్ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను బీఆర్ఎస్ నాయకులు బలపరచడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నియమ, నిబంధనలకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా పార్టీ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాల్ గ్రామంలో పార్టీ ప్రకటించిన సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ గులాం సుభాని గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు క ృషి చేయాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ గులాం సుభానిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో సొంత నిర?యాలు, ఒంటెద్దు పోకడలు నడవవని తేల్చిచెప్పారు. గ్రామాల్లో పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం కంకణబద్ధులై పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో త్వరలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి






- **బుక్క వేణుగోపాల్**
- **శంషాబాద్ (మం) నర్కూడలో సర్పంచ్ అభ్యర్థి నానావల్ కుమార్ యాదవ్ తరపున బుక్క వేణుగోపాల్ విస్తృత ప్రచారం**
- **నర్కూడ పంచాయతీ పై బీజేపీ జెండాను ఎగరేస్తామన్న ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి):** ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ సర్పంచ్ గా నానావల్ కుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో నర్కూడ గ్రామపంచాయతీపై బీజేపీ జెండాను ఎగరేస్తామని ఆయన విశ్వాసం ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత నానావల్ కుమార్ యాదవ్ శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సర్పంచ్ అభ్యర్థి కుమార్ యాదవ్ తో కలిసి గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్. ఈ సందరరేగా మాట్లాడిన వేణుగోపాల్.... బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడు నానావల్ కుమార్ యాదవ్ ను గ్రామ సర్పంచ్గా గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా రాష్ట్రం కోసం దేశం కోసం అన్నట్లుగా బీజేపీ పార్టీ నేతలు పనిచేస్తారు అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన సూచించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న కుమార్ యాదవ్ ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే కేంద్ర మంత్రుల సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలు తమ ఓటును దుర్వినియోగం చేసుకోకుండా విజ్ఞతతో ఆలోచించి సమర్థుడిని సర్పంచ్ గా గెలిపించుకోవాలని బుక్క వేణుగోపాల్ సూచించారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి : నానావల్ కుమార్ యాదవ్**

మరోవైపు నర్కూడ గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ఒక్కసారి తనకు సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి నానావల్ కుమార్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్ర పతాన నిలిపేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేతలు సున్ని గంటి సిద్దులు (మాజీ సర్పంచ్),కనకమామిడి కిట్టు (బీజేవైఎం శంషాబాద్ మండలం ఉపాధ్యక్షులు), నాగేష్ గౌడ్, మెండే కుమార్ యాదవ్, బూరుకుంట గోపాల్, బూరు కుంట సంజీవ, భాస్కర్, పర్వతం వినోద్, వెంకటేష్ ముదిరాజ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ‘ 3 ‘ వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- **వార్డు మెంబర్ అభ్యర్థి గోపలి కల్పన మహేందర్**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 ( నగరనిజం ) :** ఐదేళ్ల కాలంలో 3 వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని 3వ వార్డు మెంబర్ అభ్యర్థి గోపలి కల్పన మహేందర్ అన్నారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 3వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపలి కల్పన మహేందర్ 3వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 3వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 3వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కావున మీ అమూల్యమైన ఓటు వేసి తనను వార్డు సభ్యురాలిగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్: జనం బాటలో కవిత పర్యటన



**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 7:** మేడ్చల్ జిల్లా సికింద్రాబాద్ జోన్ జిహెచ్ఎంసి పరిధి జవహర్ నగర్ లో జనం బాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట కవిత ఆదివారం పర్యటించారు.అడుగడుగునా ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలను కవిత ఆప్యాయంగా పలకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూ పలు కాలనీలలో ఆమె పర్యటించారు.ఈ సందరరేగా కవిత మాట్లాడుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వలన ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మౌలిక వసతులు లేక ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించే దిశగా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే పర్యటించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల సమస్యలు పరిష్కారం కానట్లయితే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు.

## ఆచర్లగూడెం గ్రామ సర్పంచ్‌గా కొలికపొంగు ఉప్పలమ్మ ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 7** నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొలికపొంగు ఉప్పలమ్మ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటంతో గ్రామంలో అన్ని పార్టీల సహకారంతో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ సందరరేగా సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ- సీతరాములు మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు అన్ని పార్టీలు ఏకగ్రీవ ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆచర్ల గూడెం గ్రామాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ కవి గాయకుడు జయరాజుకు సన్మానించిన సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్



**వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 7(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)** వనపర్తి జిల్లా పాన్గల్ మండలం కొత్తపేట్ గ్రామానికి శనివారం నాడు అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ కి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ ఉద్యమ కవి గాయకుడు,రాష్ట్ర కాళోజీ సాహిత్య పురస్కార గ్రహీత జయరాజును ఆదివారం నాడు వీరయ్య నివాసంలో ఉద్యమ కవి గాయకుడైన జయరాజుకు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన సాహితీ కళా వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయనను కళావేదిక ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ జయరాజ్ సమాజాన్ని చైతన్య పరిచే ఎన్నో పాటలను రచించారని ఆయన నిరంతరం పేద బలహీన వర్గాల పక్షాన నిలబడి పోరాటం సాగిస్తున్నారని పేర్కొన్నారు.ఆయన సాహిత్య ఎంతోమంది వర్ధమాన కవులకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు.ఈ సందరరేగా జయరాజ్ తాను రచించిన పుస్తకాలను ఇక్కడి పలువురి సాహితీవేత్తలకు అందజేశారు.ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు బైరోజు చంద్ర శేఖర్,డా.బండారు శ్రీనివాస్,డా.నరేష్ కుమార్,డా.శ్యాం సుందర్,ఉప్పరి తిరుమలేశ్,రచయితలు డా.వీరయ్య, పద్మావతి,డా.కంటే నిరంజనయ్య,మధుకర్,కిరణ్ కుమార్ ,దర్శన్ కుమార్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శీను గురుస్వామి బృందం ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



**కూకట్‌పల్లి డిసెంబర్ 07,(నగర నిజం ప్రతినిధి)** కూకట్పల్లి నియోజకవర్గం బోరబండ డివిజన్ పరిధిలోని రామాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.శీను గురుస్వామి బృందం ఆధ్వర్యంలో పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్న సమారాధన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప స్వామి నామస్మరణలు, భజనలతో ఆలయ పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమ్రోగింది. ఈ సందరరేగా నిర్వాహకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యసంపన్నంగా, సుఖసంతోషాలతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా... మరో అవకాశం ఇవ్వండి


- **బూరుకుంట సతీష్**
- **నర్కూడ సర్పంచ్ పదవికి బూరుకుంట స్వాతికి అవకాశం ఇవ్వాలన్న సతీష్**
- **మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పుకున్న సతీష్**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఎంతగానో అభివృద్ధి చేసినట్లు మాజీ సర్పంచ్, డీసీఎంఎస్ డైరెక్టర్ బూరుకుంట సతీష్ పేర్కొన్నారు. గతంలో సర్పంచ్ గా తాను చేపట్టిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని ఈసారి పంచాయతీ ఎన్ని కల్లో తన సతీమణి బూరుకుంట స్వాతిని సర్పంచ్ గా గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఈసారి నర్కూడ సర్పంచ్ పదవికి సతీష్ సతీమణి బూరు కుంట స్వాతి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో ఆదివారంనాడు గులాబీ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి బూరు కుంట స్వాతి తో కలిసి సతీష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా మాట్లాడిన సతీష్.... గతంలో తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అందించిన సహకారంతో గ్రామంలో వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారం, ఇళ్ల స్థలాల మంజూరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప ఇప్పటివరకు నర్కూడ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సతీష్ విమర్శించారు. గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు కచ్చితంగా ఈసారి ఎన్నికల్లో తన సతీమణి బూరు కుంట స్వాతిని సర్పంచ్ గా గెలిపిస్తారని సతీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి స్వాతిని భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని సతీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు తన భర్త సతీష్ గతంలో సర్పంచ్ గా చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు మన విజయానికి ఎంతగానో దోహదపడతాయని బూరుకుంట స్వాతి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు సర్పంచ్ గా తనకు సేవ చేసే అవకాశం కల్పిస్తే ఐదేళ్లు నర్కూడ ప్రజలకు సేవ చేస్తానని స్వాతి భరోసా ఇచ్చారు.



# నర్కూడను హస్తగతం చేసుకుంటాం





- **గడ్డం శేఖర్ యాదవ్**
- **సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటన**
- **ఇంటింటికి వెళ్లి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగర నిజం ప్రతినిధి):** ప్రజల ఆశీర్వాదంతో ఈసారి నర్కూడ గ్రామపంచాయతీని హస్తగతం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ విశ్వాసం ప్రకటించారు. నర్కూడ ప్రజలు తనపై విశ్వాసం ఉంచి సర్పంచ్ గా ఎన్నుకుంటే స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో నర్కూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని శేఖర్ యాదవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న గడ్డం శేఖర్ యాదవ్ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ మద్దతు దారుగా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సారథ్యంలో స్థానిక మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ తో కలిసి శేఖర్ యాదవ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఓట్ల కోసం ప్రజలను అర్థిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా ప్రజలు తనను సర్పంచ్ పదవికి ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ మద్దతు దారు సర్పంచ్ గా తనను గెలిపిస్తే నర్కూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని ప్రకటించారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని శేఖర్ యాదవ్ వివరించారు. ఈ నేపథ్యంలో విద్యావంతుడు, యువకుడినైన తనను ప్రజలు గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తానని గడ్డం శేఖర్ యాదవ్ భరోసా ఇచ్చారు. నర్కూడ గ్రామపంచాయతీ గా అవతరించిన నాటి నుండి ప్రజలు ఎన్నో పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈసారి ప్రజా ప్రభుత్వం ఆశీర్వాదంతో బరిలో దిగిన తనకు ఒక్కసారి సర్పంచ్ గా సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడిగానే కాకుండా సిట్టింగ్ ఉప సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసినట్లు శేఖర్ యాదవ్ వివరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు హీరే కార్ శివాజీ, నీరటి శేఖర్ ముదిరాజ్, గౌతమి అశోక్ (మాజీ ఎంపీటీసీ), శ్రీనివాస్ (మాజీ ఎంపిటీసీ), గోపాల్ , కుంచే కుమార్ గౌడ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నగరనిజం

8 సోమవారం, డిసెంబర్ 2025

# రెబల్స్ ఉపసంహరించుకోవాలి

- లేకుంటే పార్టీ తరపున చర్యలు తప్పవు
- మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 07, (నగరనిజం) :** కాంగ్రెస్ పార్టీ తరపున నిలిపిన సర్పం చ్ తో పాటు వార్డు అభ్యర్థుల విజయం కోసం ఖచ్చితంగా ప్రతీ ఒక్కరూ పని చేయా లని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నా రు. సర్పంచ్, వార్డు అభ్యర్థుల విజయావకాశలపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ఆయన నివాసంలో సమీక్ష నిర్వహించారు.సర్పంచ్, వార్డు మెంబర్లకు వ్యతిరేకంగా ఎవరూ నామినేషన్ వేసినా ఉపసంహరించుకుని పార్టీ తరపున నిలిపిన అభ్యర్థులకు ప్రచారం చేయాలన్నారు. లేకుంటే ఉపేక్షించబోమని చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. గెలుపు గుర్రాలను ఎంపిక చేశాం కార్యకర్తల సేవలను గుర్తిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన సీనియర్లు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులతో పాటు ఇతర ఉన్నత స్థానాల్లో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మండల, గ్రామ కమిటీల నిర?యం మేరకే గెలుపు గుర్రాలను బరిలో ఉంచామని చెప్పారు. అందువల్ల పార్టీ ఆదేశాలను అందరూ పాటించాలని కేఎల్ ఆర్ కోరారు.

# తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా నరాల సత్యనారాయణ





**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 7, ఖమ్మం :** తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా నరాల సత్యనారాయణ నియమించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పొలిటికల్ జేఏసీ రెండు తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు . తెలంగాణ ఉద్యమకారుల కోసం రెండు వేల మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని 3500 మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని తీర్మానించడం జరిగినది అని తెలియజేశారు . తెలంగాణ పొలిటికల్ జేఏసీ ప్రజా సమస్యలపై రాజీలేనిపోరాటం చేస్తుంది . ప్రజలే మా ధైర్యం , ప్రజల కోసమే మా పోరాటం అనే నినాదంతో ఏర్పడి నదే తెలంగాణ పొలిటికల్ జేఏసీ అని అన్నారు . వైస్ చైర్మన్ గా ధారావత్ గణేష్ నాయక్ , వట్టం ఉపేందర్ , అంగోతు రాంబాబు , సెక్రటరీ జనరల్ గా బత్తుల సోమయ్య , ప్రధాన కార్యదర్శిగా బానోతు హుస్సేన్ నాయక్ , పూనెం శ్రీనివాస్ , అధికార ప్రతినిధిగా తోడేటి శంకర్ గౌడ్ , అనంతుల మధు , రాష్ట్ర కార్యదర్శులుగా తుల్జా రెడ్డి , పాలకుర్తి కృష? , సంగిశెట్టి క్రిస్టా ఫర్ , మహిళా కార్యదర్శిలుగా కంచర్ల మంజూష , కందుకూరి శ్వేత , సింగరాజు శ్యామల, రాష్ట్ర కమిటీ సభ్యులు గా మాలోతు రామన్న నాయక్ , తునికి పాటి చారి , ఇస్లావత్ సంతోష్ నాయక్ , కుక్క సత్యం గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ పేర్కొన్నారు .

# ఎమ్మెల్యే సహకారంతో మల్కారం రూపు రేఖలు మారుస్తా






- కొత్త యాదగిరి రెడ్డి
- మల్కారం లో సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదిగిరి రెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారం
- ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసం అభ్యర్థించిన యాదగిరి రెడ్డి
- మల్కారం సమగ్ర అభివృద్ధి కోసం మరోసారి సర్పంచ్ గా తనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం గ్రామ సర్పంచ్ గా తనకు మరోసారి అవకాశం ఇస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మల్కారం రూపు రేఖలు మార్చేస్తానని కాంగ్రెస్ నేత సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరి రెడ్డి ప్రకటించారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే మల్కారంలో ప్రభుత్వ ఆసుపత్రి భవనం నిర్మాణానికి కృషి చేస్తానని యాదగిరి రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, ప్రస్తుత సిట్టింగ్ సర్పంచ్ కొత్త యాదగిరి రెడ్డి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సిట్టింగ్ సర్పంచ్ గా తన భార్య కొత్త మాధవి రెడ్డి ఇంతకాలం పదవి బాధ్యతలు నిర్వర్తించగా ఈసారి సర్పంచ్ స్థానం జనరల్ కావడంతో యాదగిరి రెడ్డి బరిలో దిగారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు మల్కారం గ్రామంలో కొత్త యాదగిరిరెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కొత్త యాదగిరి రెడ్డి.... గత ఐదేళ్లపాటు తన భార్య కొత్త మాధవి రెడ్డి సర్పంచ్ గా ఉన్న కాలంలో మల్కారంలో గ్రామపంచాయతీకి సొంత భవనం, రైతు వేదిక నిర్మాణం, గ్రామంలో ఆలయ నిర్మాణంతోపాటు అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మల్కారంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కొత్త యాదగిరి రెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో మరోసారి తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మల్కారం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. మల్కారం గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఏదైనా వ్యాధి బారిన పడితే వైద్యం కోసం నర్కూడ లేదా శంషాబాద్ గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని యాదగిరి రెడ్డి వాపోయారు. ఈ నేపథ్యంలో తాను సర్పంచ్ గా విజయం సాధిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మల్కారం గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని కొత్త యాదగిరి రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొత్త మాధవి యాదగిరిరెడ్డి, వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ లలిత జంగయ్య యాదవ్, గ్రామపంచాయతీ మాజీ సభ్యులు కుంచె రమాదేవి, గుడిమల్ల స్వాతి, నీరటి జయశ్రీ, ఇటుక పల్లి రవి, కొత్త సంజీవరెడ్డి, రోహిత్ కుమార్, బాకారం శివ, రవికుమార్, అయినాల జయసుధ, జైపాల్ రెడ్డి, శంషాబాద్ మాజీ కౌన్సిలర్ జీవై ప్రభాకర్, స్థానిక నేతలు కొత్త లింగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, కొత్త సురేందర్ రెడ్డి, చారీ, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# కవ్వగూడ లో జోరుగా సుజాత రమేష్ యాదవ్ ఎన్నికల ప్రచారం






- ఓటర్లకు భారీగా తాయిలాలు ప్రకటించిన సర్పంచ్ అభ్యర్థి సుజాత రమేష్ యాదవ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే అమలు చేసే మేనిఫెస్టోను ఆమె ప్రజల ముందు ఉంచి ఓట్ల కోసం అభ్యర్థిస్తున్నారు. ఈ మేరకు భారీ తాయిలాలతో ఆమె ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారు. శంషాబాద్ మండలం లోని కవ్వగూడ సిట్టింగ్ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ ఈసారి సర్పంచ్ పదవి మహిళలకు రిజర్వు కావడంతో తన సతీమణి దేవరకొండ సుజాతను ఎన్నికల బరిలో దింపారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థి దేవరకొండ సుజాత తన భర్త మాజీ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ తో కలిసి గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తాను సర్పంచ్ గా గెలిస్తే అమలు చేయబోయే వివిధ హామీలను మేనిఫెస్టో రూపంలో ఆమె ప్రజల ముందు ఉంచి ఓట్లు అడుగుతున్నారు. ఈసారి ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో దొడ్డి గ్రామం నుండి కవ్వగూడ వరకు 22 ఫీట్ల బీటీ రోడ్డు నిర్మాణం, ప్రభుత్వం నుండి అందే వివిధ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు దక్కేలా చేస్తామని సుజాత రమేష్ యాదవ్ హామీ ఇచ్చారు. ఇక గ్రామంలో ఎవరికైనా ఆడపిల్ల పుడితే 5000, శ్రీమంతానికి 5000, ఆడపిల్ల పెళ్లిలకు 20000 వేలు వ్యక్తిగత ఆర్థిక సాయం సొంతంగా చేస్తానని దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ ప్రజలకు మేనిఫెస్టో రూపంలో హామీ ఇచ్చారు. భారీ తాయిలాలతో ప్రజలను ఆకట్టుకుంటూ ఓట్ల కోసం గాలం వేస్తున్నారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి కరపత్రాల రూపంలో మేనిఫెస్టోలను ప్రజలకు పంచుతూ ఆమె ఓట్లు అడుగుతున్నారు. మరోవైపు సిట్టింగ్ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ మాట్లాడుతూ.... గత ఐదేళ్లుగా గ్రామ సర్పంచ్ గా తాను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, వీధిదీపాలు ఏర్పాటుతోపాటు వైకుంఠధామం, అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయించడం, గ్రామంలో హనుమాన్ దేవాలయ నిర్మాణం తో పాటు దొంగతనాల నివారణ కోసం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రమేష్ యాదవ్ వివరించారు. తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎన్నికల్లో తన భార్య దేవరకొండ సుజాతను సర్పంచ్ గా గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు శ్రీదేవి రాజేందర్,మెట్టు సుజాత రమేష్, మౌనిక, చందు మొన్నే, తోక మహేందర్, మెరుగు సుజాత, కాటి లక్ష్మమ్మ,మంగలారం సాయికుమార్, దేవరకొండ శివ, పోచమ్మ,పెండ నరసింహ,కొత్త రాకేష్, డి.అశోక్, కోట్రికా వంశీ, మామిళ్ళ రవి,యాదయ్య, రమేష్ బౌద్ధం, కుమ్మరిగూడెం శీను, బద్దం సిద్దేశ్వర్,డి.భూపతయ్య, కుమ్మరిగూడెం నవీన్,కే.రమేష్,ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బ్రహ్మయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు అలంపల్లి జంగయ్య
- బ్రహ్మయ్య కుటుంబ సభ్యులకు రూ.30 వేల ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 ( నగరనిజం ) :** కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య కార్మిక వర్గానికి అందించిన సేవలు మరువలేని వని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు అలంపల్లి జంగయ్య అన్నారు. యాచారం మండలం గాండ్లగూడ గ్రామానికి చెందిన కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం చింతపట్ల సీపీఐ (ఎం) గ్రామ శాఖ తరపున పెండ్యాల బ్రహ్మయ్య కుటుంబ సభ్యులకు రూ.30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అలంపల్లి జంగయ్య మాట్లాడుతూ... కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం కుటుంబానికి, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కార్మిక వర్గానికి, హమాలి, ఆశా వర్కర్లకు ఆయన అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. పేదల మనస్సు గెలుచుకున్న అరుదైన వ్యక్తుల్లో కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య ఒకరని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేసినట్లు వివరించారు. కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య సేవలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కామ్రేడ్ బ్రహ్మయ్య ఆశయాల కనుగుణంగా ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. బ్రహ్మయ్య కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, చింతపట్ల సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు సత్యం, గిరి కాంత్, సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, నరసింహ, నాయకులు రమేష్, శేఖర్, జంగయ్య, గణేష్, భాస్కర్, కుమార్, యాదగిరి, యాచారం శాఖ కార్యదర్శి యాదగిరి, మస్కు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల బరి నుంచి తప్పుకున్న మెట్టు శ్రీదేవి రాజేందర్





- దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ కు మద్దతుగా పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించిన శ్రీదేవి
- శ్రీదేవి రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపిన సుజాత రమేష్ యాదవ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కొవ్వగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరి నుంచి మెట్టు శ్రీదేవి రాజేందర్ తప్పుకున్నారు. కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ గా పోటీ చేస్తున్న దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ కు మద్దతుగా తాను పోటీ నుండి తప్పుకుంటున్నట్లు శ్రీదేవి రాజేందర్ ముదిరాజ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు శ్రీదేవి రాజేందర్ ముదిరాజ్ నివాసానికి వెళ్లిన కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి దేవరకొండ సుజాత రమేష్ యాదవ్.... పోటీ నుంచి తప్పుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. పోటీ నుంచి తప్పుకున్న శ్రీదేవి భర్త మెట్టు రాజేందర్ ముదిరాజ్ గతంలో కవ్వగూడ సర్పంచ్ గా పని చేశారు. అయితే ఈసారి సర్పంచ్ పదవి బీసీ మహిళలకు కేటాయించడంతో ఆయన తన సతీమణి మెట్టు శ్రీదేవి చేత నామినేషన్ వేయించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచన తో పాటు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాంగ్రెస్ మద్దతు దారు దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ చేసిన విజ్ఞప్తి మేరకు మెట్టు శ్రీదేవి రాజేందర్ ముదిరాజ్ సర్పంచ్ ఎన్నికల పని నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE